శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



విశాలాంధ్ర -తిరుమల కల్చరల్:తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో సెప్టెంబర్ 18 నుండి 26వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఆగమోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీలోని అన్ని విభాగాలు సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు చైర్మన్ వివరించారు. ఉదయం 6 నుండి 11 గంటల వరకు ఈ ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగా చేశారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచారు. శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేకపూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈఓ ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు సుబ్బరాజు, తిప్పేస్వామి, సివిఎస్వో నరసింహ కిషోర్, డిఎల్ఓ వీర్రాజు, ఎస్ ఇ - జగదీశ్వర్ రెడ్డి, ఆలయ డెప్యూటీ ఈఓ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సీఎం జగన్‌కు ఆహ్వానం

విశాలాంధ్ర - తిరుమల : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆహ్వానించారు. తాడేపల్లి లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం వారు ముఖ్యమంత్రిని కలసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 18 నుంచి 26వ తేదీ వరకు శ్రీవారి సాల కట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో టీటీడీ నుంచి ముఖ్యమంత్రికి ఆహ్వానం పలికారు. అనంతరం ముఖ్యమంత్రిని చైర్మన్ కరుణాకరరెడ్డి శాలువతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

స్విమ్స్ వైద్యురాలు డాక్టర్ సి.శాంతి కి అవార్డు

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ ఫిజియోథెరపీ కళాశాల నందు 23 సంవత్సరములుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సి. శాంతి ఫిజియోథెరపీ విభాగానికి అందిస్తున్న సేవలను గుర్తుంచి పుత్తూరు ఫిజియోథెరపీ కళాశాల వారు ప్రపంచ ఫిజియోథెరపీ డే సందర్భంగా శాంతికి అవార్డును అందజేసి దుశ్శాలువతో సత్కరించారు. డాక్టర్. సి. శాంతి గురించి విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. స్విమ్స్ వైద్యురాలు డాక్టర్. శాంతి కి అవార్డు వచ్చినందుకు స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్. ఆర్ వి కుమార్ మరియు ఫిజియోథెరపీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. మాధవి కళాశాల అధ్యాపకులు సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు ఫిజియోథెరపీ కళాశాల కరస్పాండెంట్ రాకేష్ కిరణ్, ప్రిన్సిపల్ డాక్టర్. సాగర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్సార్ భీమా క్లైమ్ దరఖాస్తులపై ప్రత్యేక చర్యలు చేపట్టాలి: జెసి

విశాలాంధ్ర - తిరుపతి : వైఎస్సార్ భీమా క్లైమ్ దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి క్లైమ్ లు సెటిల్ అయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డి.కె బాలాజీ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు సంబంధిత అధికారులతో వైఎస్సార్ భీమా పథకం క్లైమ్స్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎపిఎం లు అందరు పెండింగ్ లో ఉన్న వైఎస్సార్ భీమా క్లైమ్ ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వైఎస్సార్ బీమా క్లైమ్ సంబంధించి వ్యక్తి ఏ కారణం వల్ల చనిపోయారు అనే ఎఫ్ఐఆర్, ఫోరెన్సిక్ రిపోర్టుల పై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి పెట్టి బాధితులకు భీమా పరిహారం అందేలా చూడాలని తెలిపారు. ఏపిఎంలు వైఎస్సార్ భీమా రిపోర్టులను పరిశీలించి ఎప్పటకప్పుడు వెబ్సైట్ నందు అప్లోడ్ చేయాలని అన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్లు మరణించిన వ్యక్తి కుటుంబానికి కర్మ క్రియల ఖర్చులు నిమిత్తం ముందుగానే వారికి రూ.10 వేల రూపాయలు అందచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పిడి జ్యోతి, డిఎల్‌డిఓలు ఆదిశేషరెడ్డి, వాణి, సుశీలా దేవి, డిపిఓ రాజశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కృష్ణారెడ్డి, రుయా హాస్పిటల్ సూపరిండెంట్ పార్థసారథి, డీఎస్పీ నర్సప్ప, ఫోరెన్సిక్ ల్యాబ్ అధికారి రాజశేఖర్, డిఆర్‌డిఏ పిఎం ద్రాక్షాయణి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు రిమాండ్ ఎత్తివేయాలని నాగాలమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మండలంలోని కమ్మకండ్రిగ పంచాయతీ మిట్టూరులో మహిళలు తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పై వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం అక్రమ కేసులతో జైల్లో పెట్టారు. ఇందులో భాగంగానే మంగళవారం మహిళలు నారా చంద్రబాబు కులదైవం మైన నాగాలమ్మకు అభిషేకాలు తో కూడిన ప్రత్యేక పూజలు చేసి జైలు నుంచి త్వరగా బైటకు వచ్చేలా చూడాలని మొక్కు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై రిమాండ్ విధించటం అమానుషమని ఆయనపై అక్రమ కేసులు బనాయించి రిమాండ్ కు పంపడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. రిమాండ్ ఎత్తివేయాలని చంద్రబాబు 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో మచ్చలేని మగటం రాజుగా రాష్ట్రానికి ఎంతో మేలు చేసిన మహనీయుడని కొనియాడారు. ఇలాగే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరించితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళలంతా రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేకూరి జ్యోతి, చేకూరి రజని, కె కౌసల్య,కె జమున, యస్ వసుమతి,కె గౌరీ,కె యువరాణి మహిళలు పాల్గొన్నారు.

అర్హుడైన ప్రతి పేదవానికి నివాస గృహం: సంజీవయ్య

విశాలాంధ్ర-నాయుడుపేట : నాయుడుపేట ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ నందు మంగళవారం సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య గృహ నిర్మాణ సంస్థ అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో అధికారులను ఉద్దేశించి కిలివేటి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అర్హుడైన ప్రతి పేదవాడికి నివాస గృహం అందేలా చూడాలని కోరారు. హౌసింగ్ ఎక్సిక్యూటివ్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్లు,ఆరు మండలాలకు సంబంధించినటువంటి అసిస్టెంట్ ఇంజనీర్లు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. పేదవాడి సొంతింటి కల సాకారం దిశగా, మీకు అవసరమైన అన్ని సదుపాయాలను తాను కల్పిస్తానని ఈసందర్భంగా అధికారులకు సంజీవయ్య హామీ ఇచ్చారు.

మాజీ మంత్రి పరసా దీక్ష విరమణ

ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో విరమణ

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట లో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ముందు గత నాలుగు రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్న మాజీ మంత్రి పరసా రత్నం దీక్షను మంగళవారం విరమించారు, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ని విడుదల చేయాలంటూ పరసా రత్నం నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది, మంగళవారానికి ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించడం తో తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం విజ్ఞప్తి మేరకు స్వచ్చందంగా పరసా రత్నం నిరసన నిరాహారదీక్ష ను విరమించారు,టిడిపి అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి చేతులు మీదుగా పరసా రత్నం కు నిమ్మరసం తాగించి దీక్షలను విరమింపజేశారు, స్థానిక పోలీస్ లు ఆయనకు ప్రభుత్వ డాక్టర్ల చేత వైద్య పరీక్షలు కూడా చేయించారు,అనంతరం పోలీసులు పరసా రత్నం ను వైద్యం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పరసా రత్నం దీక్షకు టిడిపి నేతలు ఆకుతోట రమేష్, కిషోర్, మునిరాజా,అలవల శ్రీనివాసులు, మహిళా నేతలు,కార్యకర్తలు ఆయనకు మద్దతుగా నిలిచారు.

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు

ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024 తయారీకి చర్యలు చేపడుతున్నాం

- జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024 తయారీకి అన్ని విధాలా చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి తెలిపారు. మంగళవారం ఉదయం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి విజయవాడ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణకు సంబంధించి తొలగించబడిన ఓటర్ల జాబితా, ఇంటింటి వెరిఫికేషన్, ఎపిక్ కార్డుల ప్రింటింగ్, పంపిణీ తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు మరియు డిఈఓ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ తో పాటు, తిరుపతి ఈ ఆర్ ఓ శ్రీమతి హరిత, ఈఆర్ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీఈవో మాట్లాడుతూ, ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా కోసం తొలగించబడిన ఓటర్ల జాబితా ఇంటింటి వెరిఫికేషన్ పురోగతిపై జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి వివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకుని దిశానిర్దేశం చేశారు. రాజకీయ పార్టీల సమావేశంలో లేవనెత్తిన అంశాలపై తీసుకున్న చర్యలు పెండింగ్ లేకుండా సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ఈ నెల 16 న రాష్ట్ర స్థాయిలో మొదటి ఎఫ్ ఎల్సి నిర్వహణ వర్క్ షాప్ ఉంటుందని జిల్లా కలెక్టర్లతో పాటు ఒక సీనియర్ సూపర్వైజరీ అధికారి హాజరు కావాల్సి ఉంటుందని సూచించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా వివరిస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ విధి విధానాల మేరకు జిల్లాలో ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని రాష్ట్ర ఎన్నికల అధికారికి తెలిపారు. 6జనవరి2022 నుండి తొలగింపు ఓటర్ల జాబితా రీ వెరిఫికేషన్ మేరకు చనిపోయిన వారు 38337, పిఎస్ఈ, డిఎస్ఈ లు 54220 మరియు వేరే ప్రాంతానికి వెళ్లిన వారు 17894 వెరసి మొత్తం 110451 గా ఉందని, నిబంధనల మేరకు చర్యలు చేపట్టామని అన్నారు. పొలిటికల్ పార్టీల నుండి ఫిర్యాదులు 52,327 అందగా వెరిఫికేషన్ పూర్తి అయ్యింది అని, అందులోని ఓటర్ల వివరాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగిందనీ అందులో 13797 మంది చనిపోయిన వారు, డబుల్ ఎంట్రీలు 2023, పర్మనెంట్ షిఫ్ట్ అయినవారు 6890 ఉన్నారని అన్నారు. అనామలీస్ వెరిఫికేషన్ లో ఇంటి నంబర్ కు సంబంధించి జంక్ క్యారక్టర్లు ఉన్న వాటిపై, ఒకే ఇంటి నంబర్ పై పది ఓట్లు నమోదు తదితరాలను పూర్తి స్థాయిలో పరిశీలించి ఈ నెల 15 నాటికి పూర్తి చేస్తామని అన్నారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ఫిజికల్ వెరిఫికేషన్ గడువులోపు పూర్తి చేస్తామని అన్నారు. అలాగే జిల్లాలో 15ఏప్రిల్23 నాటికి ఫారమ్ 6, ఫారమ్-7, ఫారమ్-8 కింద అందిన క్లైమ్ లు, అభ్యంతరాలు వివిధ స్థాయిలలో పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఎపిక్ కార్డుల ప్రింటింగ్ మరియు డెలివరీ మార్గదర్శకాలకు అనుగుణంగా చేపడుతున్నామని, అలాగే ప్రతి 15 రోజులకు ఒకసారి ఎపిక్ కార్డుల ప్రింటింగ్ మరియు వాటి పంపిణీ చేపడుతామని తెలిపారు. విసి అనంతరం కలెక్టర్ ఈ ఆర్ ఓ లకు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల్ కిషోర్, ఈ ఆర్ ఓ లు కనక నరసా రెడ్డి, కోదండ రామిరెడ్డి, కిరణ్ కుమార్, చంద్రముని, శ్రీనివాసులు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ సురేష్, సిబ్బంది పవన్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

డిసిసి బ్యాంకులో ఖాతా ఉన్న ప్రతి రైతుకు రూపే కేసిసి కార్డు అందిస్తాం

క్రెడిట్ అవుట్రీచ్ కార్యక్రమంపై సత్యవేడు డిసిసి బ్యాంక్ మేనేజర్ తేజస్వి

విశాలాంధ్ర - సత్యవేడు:తమ బ్యాంకులో అప్పు తీసుకున్న ప్రతి రైతుకు రూపే కేసీసీ కార్డును అందజేయడం జరుగుతుందని సత్యవేడు డిసిసి బ్యాంక్ మేనేజర్ తేజస్వి చెప్పారు. మంగళవారం మండల పరిధిలోని మదనంబేడు రైతుభరోసా కేంద్రంలో క్రెడిట్ అవుట్రీచ్ కార్యక్రమంపై డిసిసి బ్యాంకు అందిస్తున్న వివిధ సేవలను రైతులకు, ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిసిసి బ్యాంక్ మేనేజర్ తేజస్వి మాట్లాడుతూ డిపాజిట్లపై అత్యధిక వడ్డీని డిసిసి బ్యాంకు చెల్లిస్తుందన్నారు. ఒక సంవత్సరం నుంచి రెండేళ్లలోపు డిపాజిట్ సొమ్ము పై 7.50 శాతం,రెండు నుంచి ఐదు సంవత్సరాలలోపు 6.50 శాతం,అంతకు పైబడిన వాటికి 6.25 శాతం వడ్డీ చెల్లిస్తున్నట్టు వివరించారు. ఇందులో భాగంగానే ప్రతి డిపాజిట్ సొమ్ము పై ఇన్సూరెన్స్ గ్యారెంటీ ఉందన్నారు. డిపాజిట్ల నామినేషన్ సౌకర్యం కూడా ఉన్నట్టు ఆమె గుర్తు చేశారు. స్వయం ఉపాధి పథకంలో భాగంగా చిరు వ్యాపారులు ప్రతిరోజు 50 నుంచి 150 రూపాయలు 120 రోజులు చెల్లించిన తర్వాత ఈ మొత్తానికి రెండు రెట్లు రుణం కేవలం 12 శాతం వడ్డీతో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ రుణాన్ని 202 రోజుల్లో ప్రతిరోజు చెల్లించాలన్నారు. డిపాజిట్ దారులకు అతి స్వల్ప అద్దెతో సేఫ్ లాకర్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గృహం తాకట్టుపై మూడు లక్షల నుంచి 20 లక్షల వరకు రుణం ఇస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. దీనికను 13 శాతం వడ్డీతో 10 లక్షల రూపాయల లోపు 96 నెలలు,అంతకుమించిన రుణాలకు 120 నెలలపాటు వాయిదా పద్ధతిలో తిరిగి చెల్లించాల్సి ఉందన్నారు. దీంతోపాటు స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు కూడా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. డిసిసి బ్యాంకు అందిస్తున్న సేవలను రైతులు, ఖాతాదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంకు సూపర్వైజర్ శరత్ కుమార్,హార్టికల్చర్ అధికారిని రాధారాణి,సచివాలయ వ్యవసాయ అసిస్టెంట్లు మదన్ మోహన్,రుద్రయ్య,విహెచ్ఎ మురళి పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓ చొరవతో జక్కా వెంకయ్య కాలనీకి మౌలిక వసతులు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రెండవ పట్టణంలో ఎస్వీ ఆర్ట్స్ కళాశాల సమీపంలో ఏళ్ల తరబడి పోరాటాల ఫలితంగా 50 కార్మిక కుటుంబాలతో జక్కా వెంకయ్య శ్రామిక నగర్ 25 ఏళ్ల క్రితం ఏర్పడింది. అయితే ఆ కాలనీకి మౌలిక వసతుల కల్పనలో మాత్రం అధికారులు, పాలకులు వెనుకబడ్డారు. కాలనీ ఏర్పడినప్పటినుండి మౌలిక వసతులు కల్పించాలని అధికారులు, పాలకుల చుట్టూ ఆ ప్రాంత కార్మికులు, వ్యవసాయ కూలీల అర్జీలకు అధికారులు స్పందించలేదు. అయినా పట్టువదలని విక్రమార్కుల్లా రెవెన్యూ అధికారులందరికీ సమస్యలు విన్నవించేవారు. ఈ క్రమంలో గూడూరు ఆర్డీఓగా ఎం. కిరణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. శ్రామిక్ నగర్ కార్మికులు ఆర్డీఓకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. దీనికి స్పందించిన ఆర్డీఓ శ్రామికులకు భరోసా ఇచ్చారు. రెండు రోజుల వ్యవధిలో శ్రామిక్ నగర్ ను సందర్శించారు. అక్కడ 21 ఏళ్లుగా, 52 కుటుంబాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీలు నిరు పేదలు నివాసాలను పరిశీలించారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎంతమంది అధికారులు మారినా మా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆర్డీఓ వద్ద వాపోయారు. తుఫాన్లు, వరదలు వచ్చినా, ఏర్లు పొంగినా ముందు మునిగే ప్రాంతమని, నిత్యం విషసర్పాలతో, దోమల బెడదతో అల్లాడుతున్నామని, విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం కలుతోందని ఆర్డీఓ దృష్టికి తీసుకొచ్చారు. దీనికి స్పందించిన ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్ కాలనీలో సీసీ రోడ్లు వేయించారు. ఇరువైపులా డ్రైనేజీ వ్యస్థను ఏర్పాటు చేయించారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. నీటి వసతి కోసం బోరు వేయించారు. మంచినీరు మున్సిపాలిటీ నుండి అంతరాయం లేకుండా అందించాలని అధికారులకు ఆదేశించారు. మౌలిస వసతుల ఏర్పాటు అనంతరం మంగళవారం ఆయన జక్కా వెంకయ్య శ్రామిక్ నగర్ కాలనీకి చేరుకున్నారు. అభివృద్ధి పనులను పరిశీలించారు. దీంతో అక్కడున్న ప్రజలు మౌలిక వసతులు కల్పించి కాలనీకి నూతన శోభను తీసుకొచ్చిన ఆర్డీఓను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి జోగి శివకుమార్, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, సురేష్, భవన నిర్మాణ సంఘం గౌరవాధ్యక్షులు పుట్టా శంకరయ్య, ఆటో యూనియన్ నాయకులు బి.వి రమణయ్య, బి. చంద్రయ్య ఆ ప్రాంత కార్మికులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా బూత్106 నుంచి 163 బూత్ వరకు సమాచారం ఇవ్వండి

ఇవ్వండి-డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గం కు చెందిన ఓటరు చేర్పులు, తీసివేతలు మరియు మార్పులు కు చెందిన సమాచారం ఇవ్వాలని చంద్రగిరి మండల తెలుగు దేశం పార్టీ కోరారు. చంద్రగిరి మండల పార్టీ అధ్యక్షుడు గా గత జూలై 21 వ తేదీ నుండి చంద్రగిరి మండలం లో ఉన్న పోలింగ్ కేంద్రం నంబర్లు 106 నుండి 163 మొత్తం 58 బూతులకు వరకు జరిగిన స్పెషల్ సమ్మర్ రివిజన్-23 కు చెందిన ఈ క్రింది సమాచారం ను ప్రతి పోలింగ్ కేంద్రం ప్రకారం మాకు ఇవ్వవలసినదిగా వారు కోరారు. 1. ఓటరు పరిశీలనకు సంబంధించి జూలై 21 వ తేదీ నుండి ఆగస్ట్ 21 వ తేదీ వరకు జరిగిన ప్రతి పోలింగ్ కేంద్రం కు చెందిన హౌస్ టూ హౌస్ సర్వే వివరాలు. 2. ఆగస్ట్ 21న తేదీ తర్వాత ఇప్పటి వరకు జరిగిన ప్రతి పోలింగ్ కేంద్రం కు చెందిన హౌస్ టూ హౌస్ సర్వే వివరాలు. 3. జూలై 21 వ తేదీ నుండి ఆగస్ట్ 21 వ తేదీ వరకు పోలింగ్ కేంద్రం నంబర్లు 106 నుండి 163 వరకు ప్రతి బి.ఎల్.ఓ యాప్ లో అప్ లోడ్ అయిన ప్రతి పోలింగ్ కేంద్రానికి చెందిన ఫామ్-6, ఫామ్-7 మరియు ఫామ్-8 వివరాలు, 4 ఆగస్ట్ 21 వ తేదీ తర్వాత పోలింగ్ కేంద్రం నెంబర్లు 106 నుండి 163 వరకు ప్రతి బి.ఎల్.ఓ యాప్ లో అప్ లోడ్ అయిన ప్రతి పోలింగ్ కేంద్రం నకు చెందిన ఫామ్-6, ఫామ్-7 మరియు ఫామ్-8 వివరాలుపైన తెలిపిన వివరాలు ప్రతి పోలింగ్ కేంద్రం చెందిన వివరాలు విడివిడిగా పోలింగ్ కేంద్రం 106 నుండి 163 వరకు వివరాలు ఇవ్వాలని డిప్యూటీ తాసిల్దార్ అమృత కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జడ్పిటిసి మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి, రాష్ట్ర మహిళా ఉప కార్యదర్శి సింగు సుధా, సక్కూరి ధనుంజయ రెడ్డి, పాళెం మనోహర్, హరినాయుడు, నాయకులు పాల్గొన్నారు.

తిరుమలకు ఎత్తయిన నడకదారుల కోసం అన్వేషణ

- క్రూరమృగాలు దగ్గరకు రాకుండా చర్యలకు శ్రీకారం - యాత్రికుల భద్రత, వన్యప్రాణుల సంరక్షణ రెండూ ముఖ్యమే

విశాలాంధ్ర - తిరుమల :యాత్రికుల భద్రతతోపాటు వన్యప్రాణుల సంరక్షణ రెండూ ముఖ్యమేనని, తిరుమల నడకమార్గాల్లో ఎత్తయిన నడకమార్గాలు ఏర్పాటుకు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ వైల్డ్ లైఫ్ చీఫ్ వార్డెన్ మధుసూధన్ రెడ్డి వెల్లడించారు. క్రూరమృగాలు దగ్గరకు రాకుండా ఈ మార్గాలను సురక్షిత జోన్లుగా మార్చడమే రాష్ట్ర ప్రభుత్వం, టీటీడీ లక్ష్యమని తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం మధుసూధన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాత్రికులకు జంతువులు తారసపడకుండా చేపట్టాల్సిన స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలపై టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డితో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. ఏడో మైలు నుండి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు 20 రియల్ టైమ్ హై-ఫై కెమెరాలు, మరో 300 కెమెరా ట్రాప్‌లను ఏర్పాటు చేశామన్నారు. మరో 500 అధునాతన సిమ్ బేస్డ్ రియల్ టైమ్ కెమెరా ట్రాప్ లను కొనుగోలు చేసి ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటివరకు 5 చిరుతలను బంధించి ఎస్వీ జూపార్కుకు తరలించామని తెలిపారు. అలిపిరి నడకమార్గంలోని దుకాణాల్లో ఆహార వ్యర్థాలను పడేస్తుండడం వల్ల, వీటి కోసం జింకలు, అడవిపందులు, కుక్కలు వంటి జంతువులు వస్తున్నాయని చెప్పారు. ఈ జంతువుల కోసం చిరుతలు, ఎలుగుబంట్లు ఇటువైపు వస్తున్నాయని, ఈ కారణంగా ఆహారపదార్థాలు విక్రయించే దుకాణాలపై ఆంక్షలు విధించామని తెలిపారు. నడకమార్గాల్లో సాధారణ స్థితి నెలకొనే వరకు సెక్యూరిటీ గార్డు తోడుగా 100 మంది భక్తులను గుంపులుగా పంపడం, 12 ఏళ్లలోపు పిల్లలను మధ్యాహ్నం 2 గంటల వరకు మాత్రమే అనుమతించడం, ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాలు అనుమతించడం వంటి చర్యలు కొనసాగుతాయని ఆయన చెప్పారు. దీర్ఘకాలిక చర్యగా ఎత్తయిన నడకమార్గాలనే సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అటవీ సంరక్షణాధికారి నాగేశ్వరరావు, టీటీడీ డెప్యూటీ సీఎఫ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను తనిఖీ చేసిన అభినయ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ వార్డు ఎల్.బి.నగర్ లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులను, యస్.వి.నగర్ లో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మునిసిపల్ అధికారులతో కలసి డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి మంగళవారం పరిశీలించారు. అలాగే ఎమ్మార్ పల్లిలోని అన్ని ప్రాంతాలలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇది వరకే సీతమ్మ రోడ్డు, సీసీ రోడ్లు, హెల్త్ సెంటర్లు వంటి అభివృద్ధి పనులు ప్రారంభించబడ్డాయి. ఇవే కాకుండా ఇంకా మరెన్నో పనులకు శ్రీకారం చుట్టాం అని అభినయ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పడమటి కుమార్, అనిల్ వీర, నాగరాజు, వెంకటముని రెడ్డి, మాకం చంద్ర, తిమ్మారెడ్డి, మబ్బు నాదముని రెడ్డి, డిష్ చంద్ర, రమేష్ రెడ్డి, కుమార స్వామి, ముని సుబ్రమణ్యం, డిఈ మహేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వీరభద్రుని ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలో కొలువై ఉన్న శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో మంగళవారం స్వామివారికి విశేషం అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఉభయ దాతల సహకారాలతో జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాలను స్వీకరించారు.

వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు

- మున్సిపల్ కమిషనర్ హరిత

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతి నగరంలో వినాయక నిమజ్జనానికి తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ తరపున అన్ని ఏర్పాట్లను చేయిస్తామని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ దామలచెరువు హరిత తెలిపారు. తిరుపతి నగరంలో వినాయక నిమజ్జనానికి చేయాల్సిన ఏర్పాట్లపై, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నగరపాలక సంస్థ కార్యాలయంలో నిమజ్జన కమిటి సభ్యులు, ఎపి ఎస్పిడిసిఎల్, అగ్నిమాపక, ఆర్టీసి, సమాచార శాఖ అధికారులు, మునిసిపల్ ఇంజనీర్లతో మంగళవారం సాయంత్రం ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న వినాయక నిమజ్జనం కమిటి కన్వీనర్ సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ తుడా సర్కిల్ వద్ద వినాయక నిమజ్జనం కార్యాలయానికి మునిసిపల్ కార్పొరేషన్ ఆడిటోరియంలో కార్యాలయం కేటాయించినందుకు ధన్యవాదలు తెలిపారు. నిమజ్జనానికి తగు ఏర్పాట్లు చేయించాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నగరంలో ఏర్పాటు చేస్తున్న ప్రతి విగ్రహానికి తప్పని సరిగా పోలీస్, విద్యుత్ అధికారుల అనుమతులు పొందాలన్నారు. ప్రతి ఒక్క విగ్రహ ప్రతిష్టలో సంబంధిత వ్యక్తుల నుండి వివరాలు తీసుకోవడం ద్వారా, భాధ్యత వహిస్తారని, నగరంలో రహదారులను మూసివేసేలా విగ్రహాలు ఏర్పాటు చేయకుండా చూడాలన్నారు. నిమజ్జనానికి ఖచ్చితమైన రూటు మ్యాప్ ను రూపొందించి, విగ్రహ నిర్వహకులకు తెలియజేయాలన్నారు. త్రాగునీరు అవసరమైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయిస్తామన్నారు. టీటీడీ సహకారంతో మామిడి ఆకుల తోరణాలు, కంకణాలు, అమ్మవారి కుంకుమ ప్యాకెట్లు ఏర్పాటు చేయిస్తామన్నారు. అగ్నిమాపక అధికారులకు సూచనలు చేస్తూ రెస్క్యూ టీమ్ ను ఏర్పాటు చేయడంతో బాటు, తెప్పలను ఏర్పాటు చేయించాలన్నారు. మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణానికి తోడ్పడాలని ప్రజలకు విజ్ఞప్తి చే శారు. సమావేశం అనంతరం వినాయక నిమజ్జనం జరిగే వినాయకసాగర్ ప్రాంతాన్ని నిమజ్జన కమిటి సభ్యులు నవీన్. కుమార్, గుండాల గోపీనాథ్, అధికారులతో కలిసి పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు.

విద్యార్థులలో విద్యాసామర్థ్యాలను పెంపుదలకు కృషి చేస్తాం

విశాలాంధ్ర- సత్యవేడు:విద్యార్థులలో విద్యా సామర్థ్యాల పెంపుదలకు కృషి చేస్తామని సత్యవేడు నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ ఆచార్యులు చెప్పారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్గా గతవారం బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో కూడిన విద్య బోధించాల్సి ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా అవసరమైన చర్యలను తీసుకుంటామన్నారు. ప్రస్తుతం కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 96 మంది, సెకండ్ ఇయర్ 114 మంది విద్యార్థులు చదువుకుంటున్నట్టు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎంపీసీ,బైపిసి, హెచ్ఇసి, సీఈసీ తదితర కోర్సులను కళాశాలలో కొనసాగిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఇందుకుగాను రెగ్యులర్ ఇద్దరూ,కాంటాక్ట్ అధ్యాపకులు 8 మంది బోధన సిబ్బందిగా పనిచేస్తున్నట్టు వివరించారు. లైబ్రరీ పోస్టు గత దశాబ్దంగా భర్తీ కాలేదన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి బోధన పద్ధతిలో పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్టు ఆయన గుర్తు చేశారు. పాఠ్యాంశాల బోధన అనుసరించి అవసరమైతే గంటపాటు అదనపు తరగతులు కూడా నిర్వహించి విద్యార్థులలో విద్యా ఆసక్తిని పెంచడానికి చొరవ చూపడం జరుగుతుందన్నారు. ఈసారి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి నిర్దిష్ట ప్రణాళికతో చర్యలు చేపడతామన్నారు. అయితే విద్యార్థులు కూడా కళాశాల తరగతులు ముగియగానే ఇంట్లో వద్దకు వెళ్లి పాఠ్యాంశాలపై మరోసారి పునఃశ్చరణ చేసుకోవాలన్నారు.

సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - గూడూరు : సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మాణిక్ పవార్ అన్నారు. గూడూరు పట్టణంలో రోటరీ వెస్ట్ క్లబ్ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో రోటరీ 3160 డిస్టిక్ గవర్నర్ మాణిక్ పవార్, శిల్ప పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోటరీ వెస్ట్ క్లబ్ సభ్యులతో క్లబ్ కార్యక్రమాలు, రోటరీ ఫౌండేషన్ ఆవశ్యకతల గురించి వివరించారు. సేవా కార్యక్రమాల నిర్వహణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా రొటేరియన్ నాగరాజు కుమార్తె స్పందన జన్మదినం పురస్కరించుకుని రోటరీ చేయూత కార్యక్రమంతో పేదలకు పల సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీజీలు బొమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి, మునిగిరేష్, అసిస్టెంట్ గవర్నర్ శ్యాం ప్రసాద్ యాదవ్, ప్రెసిడెంట్ సనత్ కుమార్ రెడ్డి, సెక్రెటరీ శివప్రసాద్, సీనియర్ రొటేరియన్స్ దశరథరామిరెడ్డి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

చట్టం న్యాయం ధర్మం అధికారాలతో అడ్డుకోలేరు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నారా చంద్రబాబునాయుడును రాజకీయ కక్ష పూరిత కుట్రతో అక్రమ కేసులు పెట్టి రిమాండ్ కు పంపడం అప్రజాస్వామ్యకమని తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, మరియు వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ సభ్యులు డా ఎస్ నాగరాజు అన్నారు. స్వచ్ఛత మారుపేరైన జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు పై అవినీతి ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యక విరుద్ధం అని విమర్శించారు న్యాయస్థానం తీర్పును గౌరవిస్తున్నామని ఉన్నత న్యాయస్థానంలో నీతి నిజాయితీ కలిగిన నాయకులు నారా చంద్రబాబునాయుడుకు న్యాయం జరిగి విడుదల కాగలరని ఆయన తన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు ఎప్పటికైనా నీతి నిజాయితీ గెలుస్తుందని అధికార వైఎస్ఆర్ పార్టీకి అల్ప సంతోషం తప్ప ప్రజా విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయారని ఆయన వాపోయారు. ఎప్పుడు ఎన్నికలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని అని అన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

బాబు కోసం రెండవరోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర - కుప్పం : నారా చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని కుప్పంలో తిరుపతి గంగమ్మ గుడితో పాటు నాలుగు మండలాల్లోనూ పలు దేవాలయాల్లో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. నారా చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలంటూ కుప్పం తెదేపా శ్రేణులు రెండవరోజు రిలే నిరాహార దీక్షను కుప్పం ఆర్టీసీ బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం ముందర నిర్వహించారు. రిలే నిరాహార దీక్షలో తెదేపా నేతలు, కార్యకర్తలు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో అధిక సంఖ్యలో పాల్గొని హొరారెత్తించారు. బాబును వెంటనే విడుదల చేయాలని లేదంటే మా నిరసన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు రాజ్ కుమార్, గోపి, కన్నన్, మంజునాథ్, డా. సురేష్ బాబు, సతీష్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి త్రిశూల్ అన్నారు. మంగళవాడం ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లకు జగనన్న ఆరోగ్య సురక్షపై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రత్యేక అధికారి త్రిశూల్ మాట్లాడుతూ ప్రతి ఇంటా పలు వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్వేను నిర్లక్ష్యం చేయకుండా 15 నుంచి 30వ తేదీ వరకు సర్వేను పూర్తిచేయాలని ఆదేశించారు. సర్వే అనంతరం అక్టోబర్ 1 నుంచి గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, ప్రజలు కూడా ప్రభుత్వం చేపడుతున్న సర్వేకు సహకరించాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో మోహన మురళీ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో నిర్వహించే సర్వేకు వలంటీర్లు విధిగా పాల్గొని రోగుల వివరాలను యాప్లో క్రోడీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో విజయకుమార్, షామిని. సచివాలయ వైద్యాధికారులు, ఐసీడీఎస్ పర్యవేక్షకులు సిబ్బంది. ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పలువురు పాల్గొన్నారు.

భారతదేశం అధ్యక్షతన ఇటీవల న్యూఢిల్లీలో నిర్వహించిన మాక్ జి-20 సదస్సు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంతవేలూరు విద్యార్థినీ, విద్యార్థులు మాక్ జి-20 సదస్సు వివరించారు 2023వ సంవత్సరం జి-20 అతిథ్య దేశంగా భారతదేశం అధ్యక్షతన ఇటీవల న్యూఢిల్లీలో నిర్వహించిన జి-20 దేశాల సమావేశం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంతవేలూరు విద్యార్థినీ, విద్యార్థులు మాక్ జి-20 సదస్సు నిర్వహించి జి-20 దేశాల ప్రతినిధులుగా వ్యవహరించి ఆయా దేశాల సంస్కృతిక, ఆర్థిక, పర్యావరణ, స్థితి గతులు గురించి సవివరంగా తెలియజేశారు , ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మాధవయ్య, అధ్యక్షతన పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు పి అమృత, ఆధ్వర్యంలో జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఎం నరసింహులు , యస్, హరినాధ్ రెడ్డి, మనోహర్, స్వామి దాస్, లీలా కృష్ణ నాగరాజు , దాక్షాయని పాల్గొన్నారు.

పనులనుపరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్

విశాలాంధ్ర - ఐరాల : మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఏ. సూర్యకుమారి జిల్లా పర్యటన నేపథ్యంలో ఐరాల మండలం వడ్రం పల్లి గ్రామ పంచాయతీ మెట్ట ఇండ్ల ఆవాసం వద్ద రూ.4.40 లక్షల తో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అమృత్ సరోవర్ పనులను పరిశీలించారు. అమృత్ సరోవర్ కింద చేపట్టిన కుంట లోతు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి చేపల పెంపకం, బండ్ ప్లాంటేషన్ కింద కొబ్బరి మొక్కలు పెంచి ఆర్థిక వనరులను పెంచుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్థానిక సర్పంచ్ నరసింహా రెడ్డి స్థానిక దాతల సహకారంతో అమృత్ సరోవర్ లో భాగంగా చెరువు కట్టపై ఏర్పాటు చేసిన మొక్కల పెంపకాన్ని చూసి సర్పంచిని అభినందించారు.కమిషనర్ పర్యటనలో జాయింట్ కమిషనర్ శివ ప్రసాద్, జడ్పీ సీఈ ఓ ప్రభాకర్ రెడ్డి,పి ఆర్ ఎస్ ఈ చంద్ర శేఖర్ రెడ్డి, డ్వామా,డి ఆర్ డి ఎ పిడి లు గంగా భవానీ,తులసి,డి పి ఓ లక్ష్మీ, డిఎల్డిఓ రవి కుమార్,ఎంపిడిఓ నాగరాజు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ బుజ్జి రెడ్డి, ఏపీవో సంధ్యారాణి, సంబంధిత అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు..

అధికారుల నిర్లక్ష్యం :కలుషితమైన శ్రీరంగంపల్లి చెరువు

విశాలాంధ్ర - గుడిపాల :మండలం లోని శ్రీరంగంపల్లి చెరువు శ్రీరంగంపల్లి గ్రామస్థుల కథనం మేరకు గ్రామములోని చెరువు పూర్తిగా కలుషితమైందని గ్రామస్థుల అధికారుల దగ్గర ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా సాంపుల్స్ సేకరించి పరీక్షించి తగు చర్యాలు తీసుకోలేదని మీడియా ముందు విలపించుకొన్నారు, అధికారులు ఇకపైన అయినా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.

మల్లప్ప దేవాలయ కుంబాభిషేకంకు రెస్కో చేర్మెన్ విరాళం

విశాలాంధ్ర - కుప్పం : గుడుపల్లి మండలం సంగనపల్లి వద్ద ఉన్న మల్లప్ప కొండపై వెలసియున్న శ్రీ ప్రసన్న శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానం కుంభభిషేకం మహోత్సవం కు రెస్కో చేర్మెన్ సెందిల్ కుమార్ ఏడు లక్షల విరాళం అందించారు. ఎంతో ప్రతిష్ట చెందిన మల్లప్ప దేవాలయం పునః నిర్మాణం పూర్తికాగా ఆలయ కుంభభిషేకం కోసం సెందిల్ ఏడు లక్షలు విరాళం ను గుడుపల్లి మండల వైకాపా ప్రజాప్రతినిధుల ఆలయ కుంబాభిషేక నిర్వాహక బృందం కు అందించారు. నేడు ఈ కుంబాభిషేకంకు మహోత్సవం కు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి హాజరు కానున్నారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ కృష్ణమూర్తి, ఎంపిపి వరలక్ష్మి, వైస్ ఎంపిపి శ్రీనివాసులు,సర్పంచ్ లు అమర్ నాద్, గోవిందారాజులు, దేవరాజులు, ఉపసర్పంచ్ సుబ్బు, సంపంగి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడాలి

పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్

విశాలాంధ్ర -చిత్తూరు: క్షేత్రస్థాయిలో ప్రజల స్థితిగతులను మార్చేందుకు మహాత్మా గాంధీ ఉపాధి పథకం చేపట్టడం జరిగిందని, ప్రతి రూపాయిని అర్థవంతంగా ఖర్చు చేయవలసిన భాధ్యత అధికారుల పై ఉంటుందని పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ సూర్యకుమారి అన్నారు. చిత్తూరు కలెక్టరేట్ లోని సమావేశపు మందిరంలోచిత్తూరు, అన్నమయ్య జిల్లాలలో ఉపాధి హామీ ద్వారా చేపడుతున్న పనుల పై రీజనల్ స్థాయి లో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉద్యాన పంటల పెంపకంలో భాగంగా 7,328 ఎకరాలలో పంట సాగుకు పరిపాలనా అనుమతలు మంజూరు కాగా 5,094 ఎకరాలలో పంట సాగు చేస్తున్నారని, దీనిని వంద శాతం పూర్తి చేయాలని, పంట భూమి భూ సారం, నీటి లభ్యతను అనుసరించి పంటలను ఎంపిక చేసుకోవాలని, మార్కెటింగ్ శాఖ సహకారంతో రైతుల పంటను మార్కెటింగ్ చేసుకోవడానికి అవకాశం కల్పించాలని తెలిపారు. రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్ నిర్మాణాలకు సంబంధించి 280 పనులు మంజూరు కాగా 144 పనులు వివిధ దశలలో ఉన్నాయని, మంజూరైన పనులు 31 అక్టోబర్ లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఉద్యాన పంట సాగులో గుడిపాల, గుడిపల్లె, రామకుప్పం మండలాలలో పనితీరు బాగుందని, మిగిలిన మండలాలు కూడా పనులను వేగవంతంచేయాలన్నారు. మస్టర్ వెరిఫికేషన్ విధానం లో చిత్తూరు జిల్లాకు సంబంధించి బైరెడ్డి పల్లి,పెద్దపంజాణి బైరెడ్డిపల్లి మండలాలలో వేగవంతం చేయాలని అన్నారు. 697 గ్రామ పంచాయతీ పరిధిలో 593 సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ల షెడ్ల నిర్మాణాలు ఉండగా మరో 96 షెడ్ల నిర్మాణాలు మంజూరు అయ్యాయని, వివిధ దశలలో ఉన్నాయన్నారు. గ్రామ సచివాలయ భవన నిర్మాణాలకు సంబంధించి 519 పనులకు గాను 254 నిర్మాణాలు, 504 రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలకు గాను 234 లను నిర్మాణాలను, 351 వై. యస్. ఆర్ హెల్త్ క్లినిక్ల నిర్మాణాలకు గాను 70 నిర్మాణాలను పూర్తి చేసి సేవలందిస్తున్నామని, మిగిలినవి త్వరగా పూర్తి చేసి అనుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. సంబంధిత సిబ్బంది క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించాలని సూచించారు. ఈ సమీక్ష లో ఉపాధి హామీ డైరెక్టర్ చిన్న తాతయ్య, వాటర్ షెడ్ డైరెక్టర్ పి వి ఆర్ ఎం రెడ్డి, జాయింట్ కమిషనరీ శివప్రసాద్, డిప్యూటీ కమిషనర్ విజిలెన్స్ మల్లికార్జున రెడ్డి, సోషల్ ఆడిట్ డైరెక్టర్ జగదీష్, చిత్తూరు,అన్నమయ్య జిల్లాల డ్వామా పిడిలు గంగాభవాని, మద్దిలేటి, డిఆర్డిఏ పిడి తులసి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఉపాధి హామీ పథకానికి సంబంధించి ఏపీడీలు, ఏపీవోలు, విసిలు తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ లక్ష్యాలను పూర్తి చేయండి:కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు చేపట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన గృహాల నిర్మాణాలను పూర్తి చేసే విషయంలో మండల, మున్సిపల్ అధికారులు, హౌసింగ్ అధికారులతో సమన్వయం చేసుకుని ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా జిల్లాకు మంజూరైన ఇళ్ల పురోగతికి సంబంధించి హౌసింగ్ పిడి పద్మనాభంతో కలసి ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు 73,584 ఇళ్ళు మంజూరు కాగా 68,543 ఇళ్ళు వివిధ దశలలో కలవని, బిబిఎల్లో ఉన్న ఇళ్లను బిఎల్కు, బిఎల్ఓ ఉన్న ఇళ్లను ఆర్ ఎల్ కు, ఆర్ఎల్లో ఉన్న ఇళ్లను, ఆర్సిలో ఉన్న ఇళ్లను కంప్లీషన్ కు తీసుకు రావాలనన్నారు. సిమెంట్, ఇసుక, కమ్మి,గృహ నిర్మాణ సామాగ్రికి ఎటువంటి ఇబ్బందులు లేనందున,అక్టోబర్ పైన వర్షాలు కురవడం ప్రారంభం అయితే ఇంటి నిర్మాణాలు జరపడం కష్టతరం అవుతుందని, కావున ఆలోపు ఆర్సి స్థాయి నుండి కంప్లీషన్ లో ఉన్న ఇళ్ల నిర్మాణాల పూర్తి పై ఎక్కువ శ్రద్ధ పెట్టి మిగిలిన వివిధ దశలలో ఉన్న, ఇళ్ల పురోగతికి లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.ఇందుకు క్షేత్ర స్థాయిలోని అధికారులు వారికి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విషయంలో సమన్వయం చేసుకుని ప్రతి లబ్ధిదారుని ఇంటి స్టేజ్ కన్వర్షన్ జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశం లో మండలాల వారీగా వారికి మంజూరు కాబడ్డ ఇళ్ళు, వాటి పురోగతిని సమీక్షించి వారాంతపులక్ష్యాలను నిర్దేశించారు.

స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబు అరెస్ట్ సమంజసమే

జిల్లా ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ మురళీమోహన్ రెడ్డి

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:-స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఏ వన్ ముద్దాయిగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టు చేయడం సమంజసమేనని జిల్లా ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ మురళీమోహన్ రెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రి అనుభవం ఉండి స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ప్రధాన నిందితుడు గా ఉండి ప్రజాధనాన్ని దుర్వినియోగపరచి తన వ్యక్తిగత కంపెనీలను అభివృద్ధి చేసుకోవడానికి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన నాయకుడని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని, నారా చంద్రబాబు నాయుడు ని నమ్మి ఓటు వేసే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. ప్రజల్లో గొప్ప నాయకుడిగా,కడిగిన ఆణిముత్యంలా ప్రజలను నమ్మిస్తూ మభ్యపెడుతూ తన స్వలాభం కోసం హెరిటేజ్ కంపెనీలను అభివృద్ధి పథంలో నడుపుకుంటున్న నాయకుడని ప్రజలు, ఈ విషయాలను ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత రెండు, మూడు రోజులుగా టిడిపి ప్రభుత్వం బందుకు పిలుపు ఇచ్చిన ఏ ఒక్కరూ బందుకు సహకరించలేదని అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టు కోసం బంద్ ప్రకటించిన సమయంలో తన సొంత కంపెనీ హెరిటేజ్ కూడా మూత వేయకుండా లాబార్జన కోసం నడుపుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్ మెంట్ అనే పథకం నిరుపేద యువతీ, యువకులను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని కేంద్రం నిధులు మంజూరు చేస్తే తన స్వలాభం కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం పరిచి తన కుమారుడు లోకేష్ ను ప్రజాధనంతో అభివృద్ధి చేయడానికి ప్రజాధనాన్ని కొల్లగొట్టి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి గతంలో 18 కేసుల్లో స్టేలు తెచ్చుకుని కడిగిన ముత్యంలా ప్రజల మభ్యపెడుతూ పబ్బం గడుపుకుంటూ బ్రతికే చంద్రబాబు నాయుడు అవినీతి జాతకం ఐదు కోట్ల ప్రజలందరికీ తెలిసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.ఎస్. రెడ్డి ప్రకాష్, సర్పంచ్ గిరిధర్ రెడ్డి, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి రాయల్ మోహన్, రాజంపేట పార్లమెంటరీ యూత్ కన్వీనర్ చైతన్య రెడ్డి, సంపంగుల వెంకటరమణ, చీమలమర్రి గురుస్వామి, రామ్ కుమార్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, రమేష్ రెడ్డి, కుమార్ రెడ్డి, నాగయ్య ,సయ్యద్ బాషా ,సునీల్, తదితరులు పాల్గొన్నారు.

వాల్టా కు తూట్లు.. ?!

నేలకొరిగిన భారీ చింతచెట్లు - పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-వెదురుకుప్పం:ప్రభుత్వ స్థలాల్లో ఉన్న భారీ చింత వృక్షాలు నేలకొరుగుతున్నాయి.వాల్టా చట్టాన్ని పరిరక్షించాల్సిన అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని కాపు మొండివెంగణపల్లి పరిధిలోని ప్రభుత్వ స్థలం లో నాలుగు భారీ చింత చెట్లు శని ఆదివారాలు శెలవు దినాల్లో నేల మట్టం చేసారని స్థానికులు చెప్పారు. ఇదంతా క్షేత్రస్థాయి అధికారులకు తెలిసే జరిగిందా తెలియాల్సివుంది. ప్రధాన ఆ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకోవడానికే ఈ చెట్లు నరికేసినట్లు స్థానికులు చెప్పారు.ఇదే విషయమై గ్రామ రెవిన్యూ అధికారి ని తహసిల్దార్ విచారించగా స్థానికంగా ఓ వ్యక్తి ఆదివారం కోసేసారని తహసిల్దార్ కు చెప్పారన్నారు.చింత చెట్లు నరికివేత పై పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని తహసిల్దార్ రవికుమార్ గ్రామ రెవెన్యూ అధికారి ధనశేఖర్ ను ఆదేశించినట్లు వివరించారు.కార్వేటినగరం అటవీశాఖ అధికారులకు రిపోర్ట్ చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

టిఎన్ఎస్ఎఫ్ చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు త్యాగరాజు

విశాలాంధ్ర-పలమనేరు :ప్రాథమిక ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ లబ్ధి కోసం అక్రమంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయడంపై ఖండిస్తూ తెలుగునాడు విద్యార్థి సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎం.వి ప్రనవ్ గోపాల్ గారి ఆదేశాల మేరకు మంగళవారం టిఎన్ఎస్ఎఫ్ చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు త్యాగరాజు ఆధ్వర్యంలో పలమనేరులో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి విగ్రహం వద్ద సేవ్ ఆంధ్ర ప్రదేశ్ అనే నినాదాలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. త్యాగరాజు మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనేక కంపెనీలు తీసుకొచ్చి లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. జగన్మోహన్ రెడ్డి గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల మద్దతు లేదని తాము ఓడిపోతామని తెలిసి ఎలాగైనా చంద్రబాబు నాయుడు గారిపై ఆరోపణలు సృష్టించి ప్రజలను తమ వైపు తిప్పుకోవాలని చూస్తున్నారు. కానీ ప్రజలందరికీ కూడా వాస్తవాలు తెలుసు చంద్రబాబు నాయుడు నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడేటువంటి వ్యక్తి కడిగిన ఆణిముత్యం లాగా ఆయన కొద్ది రోజుల్లోనే బయటకు వస్తాడు. మన రాష్ట్రంలో విద్యార్థులు యువత నిరుద్యోగులు విద్యావంతులందరూ చంద్రబాబునాయుడు గారిని గెలిపించడానికి ఆయన ముఖ్యమంత్రి చేయడానికి సిద్ధంగా ఉన్నారని మా యువ నాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువగళం సారధి శ్రీ నారా లోకేష్ బాబు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తప్పు చేసిన అధికారులను ఏ ఒక్కరిని వదిలిపెట్టరని కార్యకర్తలకు యువతకు లోకేష్ అండగా ఉంటారని ఈ పలమనేరు నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో అమర్నాథ్ రెడ్డిని గెలుస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు మురళి, పలమనేరు పట్టణ అధ్యక్షుడు నదీమ్,పట్టణ ప్రధాన కార్యదర్శి మోహన్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కళ్యాణ్, భవంత్ చంద్ర , గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డిని కలిసిన ధనంజయ రెడ్డి

విశాలాంధ్ర- కార్వేటినగరం : కార్వేటి నగరం మండలం ఎర్రమరాజు పల్లి గ్రామానికి చెందిన ధనంజయ రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సోమవారం కలిశారు. తిరుపతిలోని తన నివాసంలో ఆయనను కలిసి శాలులవాకప్పి పుష్పగుచ్చాన్ని అందించి సన్మానించారు. ఇటీవల ధనంజయ రెడ్డికి పార్టీ జిల్లా కోశాధికారి పదవి ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చా అందించినట్లు చెప్పారు.

గుండెపోటుకు గురైన టిడిపి కార్యకర్త

విశాలాంధ్ర - నారాయణవనం: మండల కేంద్రంలోని నారాయణవనం మండల పరిధిలో ఉన్న తుంబూరు గ్రామ పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మునివేలు నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ వార్తను జీర్ణించుకోలేక టీవీ చూస్తూ పిట్స్ వచ్చి తద్వారా గుండె పోటు వచ్చి మారనించారు. సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ ఎమ్మెల్యే అభ్యర్థి డా. హెలెన్ మునివేలు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి తన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండ ఉంటుందని భరోసా ఇచ్చారు డా.హెలెన్ తో పాటు మండల క్లస్టర్ ఇంచార్జీ పి.గిరిబాబు,నాగలాపురం క్లస్టర్ ఇంచార్జీ ఎం.డీ కుమార్,యూనిట్ ఇంచార్జీ బాలసుబ్రమణ్యం, పంచాయతీ పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యం,అసెంబ్లీ రైతు ఉపాధ్యక్షులు మోహన్ రాజు,మండల ఐ-టీడీపీ అధ్యక్షుడు నెమలి ప్రేమ్ కుమార్,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొల్లాపురి తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం

- ఆకతాయిలు సచివాలయంలో దొంగతనం

విశాలాంధ్ర - గుడిపాల : మండలం లోని 197 రామాపురం గ్రామస్థుల కథనం మేరకు గ్రామములోని గ్రామవార్డు సచివాలయం పాత గది తాళం గత రాత్రి బద్దలుకొట్టి స్టేషనరీ బీరువా బద్దలుకొట్టి అందులోని స్టేషనరీని గదంతా చెల్లాచెదురుగా విసిరి వాడుకలో గల కంప్యూటర్ పరికరాలు, ప్రింటర్, యుపియస్ పరికరాలను ధ్వంసం చేసి చిందర వందరగా వదిలి పెట్టి వెళ్లి పోయారు. వీటి విలువ ఎనభై వేలుగా ఉండొచ్చు అని గ్రామస్థులు అంటున్నారు. దీనికి సంబందించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఇకనైనా అధికారులు అప్రమత్తమై ఇలాంటి తప్పిదాలు జరుకాకుండా చూడాలని కోరారు.

అర్హులైన అవ్వ తాతలకు నూతన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - పుంగనూరు: మున్సిపల్ పరిధిలోని 31 వార్డులలో అర్హులుగా ఉన్న అవ్వ తాతలకు 330 నూతన పెన్షను మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మంజూరు కావడంతో వాటిని మంగళవారం రోజున మున్సిపల్ కార్యాలయంలో పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా మున్సిపల్ చైర్మన్ హలీం భాష పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు బడుగు బలహీన వర్గాల కు చెందిన అవ్వ తాతలకు నూతన పెన్షన్లు మంజూరు కావడం సంతోషంగా ఉందన్నారు అవ్వ తాతలు స్వయంగా బతకడానికి ఈ పెన్షన్ ఎంతో ఉపయోగపడడం జరుగుతుంద న్నారు. గత ప్రభుత్వంలో మున్సిపాలిటీ మొత్తానికి రెండో మూడో నూతన పెన్షన్లు మంజూరు అయ్యేవి కానీ మా ప్రభు త్వంలో అర్హులైన అందరికీ పెన్షన్లు మంజూరు చేస్తున్నామన్నారు. మనకోసం మన అభివృద్ధి కోసం పనిచేస్తున్న నాయకులకు ప్రజలంతా అండగా ఉండాలని కోరడం జరిగింది ఈ కార్యక్ర మంలో వైసిపి నాయకులు కొండవీటి నాగభూషణం కృష్ణమూర్తి కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భూమిని కబ్జాచేసిన ప్రభుత్వ అధికారి

-జడ్పీచైర్మన్ హెూదాలో ప్రభుత్వ భూమి ఆక్రమణ

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రభుత్వ అధికారిగా ఉన్నత స్థాయిలో ఉంటూ పాఠశాలకు కేటాయించిన భూమిని కబ్జాచేసి తమదే నంటూ బెదిరింపులకు గురి చేస్తున్న సంఘటన మేజర్ పంచాయతీ కార్వేటినగరం సుద్దగుంట ఏఎ డబ్ల్యూలో మంగళవారం వెలుగులోకి వచ్చింది.1976లో పక్కాగృహాల నిర్మాణం కోసం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేనబంర్ 1784లో ఒక ఎకరా 22 సెంట్ల భూమిని కొనుగోలు చేసింది. అయితే 1996లో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జడ్పీ చైర్మన్ గా ఉంటున్న యూ: గోవిందస్వామి 64 సెంట్ల ప్రభుత్వ భూమిని కొనుగోలు చేసినట్లు రికార్డులు సృష్టించి 1996లో చట్టవిరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేయింకున్నారు. అప్పటికే 122 సెంట్ల భూమిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, క్రీడామైదానంతో పాటు గ్రామానికి మంచి నీరు అందించడం. కోసం తాగునీటి బావిని ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఆ భూమిపై కన్నేసిన ప్రభుత్వ అధికారిగా కొనసాగుతున్న మాజీ జడ్పీ చైర్మన్ గోవిందస్వామి కుమార్తె వనజ చూ ఆక్రమణకు పాల్పడి ప్రభుత్వ భూమిని కాజేసేందుకు ప్రయత్నించి. ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో ఉన్న భూమిని పెన్సింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో అదే గ్రామానికి చెందిన జీ.బాలసుబ్రమణ్యం స్పందన కార్యక్రమం ద్వారా జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ స్థలాన్ని పరిశీలించి పూర్తి నివేదిక అందించాలని మండల తహసీల్దార్ రవికుమార్ను ఆదేశించారు. దీంతో తహశీల్దార్, ఎంపీడీవో మోహన మురళీ, ఎంఈవొ విజయకుమార్ లతో కలసి గ్రామానికి చేరుకుని ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిశీలించి అనధికారంగా ఏర్పాటు పెన్సింగ్ను తొలగించారు. ఈ క్రమంలో భాగంగా బాలసుబ్రమణ్యంతో పాటు పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ఆక్రమణకు గురైన పాఠశాల స్థలంలో గత 24 సంవత్సరాలుగా అంగన్వాడీ భవనం కోసం పోరాటం చేస్తున్నామని, అది ఆక్రమార్కులు అడ్డుకోవడ, వల్లే భవన నిర్మాణం చేయలేక పోయారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల ఆవరణంలో ఉన్న 64 సెంట్ల భూమిలో అంగన్వాడీ భవనం నిర్మాణం చేయాలని. అలాగే క్రీడామైదానం ఏర్పాటు చేయాలని కోరారు. టీడీపీ మాజీ జడ్పీ చైర్మన్ గోవిందస్వామి కుటుంబ సభ్యులు పాఠశాలకు పిల్లలను వెళ్లకుండా దారిని కూడా ఆక్రమించడంతో పలువురు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటు పాఠశాలలకు వెళ్లాల్సి వస్తున్నాయని అక్కడి వారు ఆరోపించారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

మంత్రి రోజావి అవినీతి లేదని కాణిపాకంలో ప్రమాణం చేయగలరా...?
- జనసేన నేతల డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ప్రతిపక్ష పార్టీలైన తెలుగుదేశం, జనసేనలను విమర్శించడంలో ముందుండే రాష్ట్ర మంత్రి రోజా కుటుంబం ఆస్తుల సంపాదన అవినీతితో సంపాదించలేదని కాణిపాకం ఆలయంలో రోజా ప్రమాణం చేయగలరా...? అని జనసేన పార్టీ తిరుపతి అసెంబ్లీ ఇంచార్జ్ కిరణ్ రాయల్, నగర అధ్యక్షుడు రాజారెడ్డి, ఆకేపాటి సుభాషినిలు సవాల్ విసిరారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో మంగళవారం వాళ్ళు మీడియా ముందు జనసేన పార్టీ నాయకులు రాజేష్ ఆచారి, వంశీ, కిషోర్, శంకర్, దుర్గ తదితరులతో కలసి మాట్లాడారు. చిలక జోస్యంకు సంబంధించిన వస్తువులను మీడియా ముందు ప్రదర్శించి, ప్రతిపక్ష నేతల భవిష్యత్తు చెప్పే రోజాకు భవిష్యత్తులో చిలక జోస్యమే గతి అని హెచ్చరిస్తూ, హాస్య భరితమైన చురకలు విసిరారు. టిడిపి అధినేత చంద్రబాబుపై వైసీపీ పాలకులు పెట్టిన అక్రమ కేసులు, తద్వారా జైలుకు పంపిన తప్పుడు వ్యవహారంపై మంత్రి రోజా బాణాసంచా పేల్చి , స్వీట్లు పంచడం పట్ల జనసైనికులు నిప్పులు చెరిగారు. ప్రపంచ మేధావి అని పిలిచే చంద్రబాబుపై ఇలా విమర్శలు చేయడం రోజా దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని హెచ్చరించారు.

వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు పరిశీలన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రసన్న వరదరాజ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను మంగళవారం రాష్ట్ర దేవదాయశాఖ స్థపతి పరమేశ్వరప్ప పరిశీలించారు. ఈ పనులు యుద్ధ ప్రాతిపదికన జరిగేలా అన్ని అనుమతులు ఇస్తామన్నారు. పనుల్లో నాణ్యత పాటించాలని ఆదేశించారు. ప్రస్తుతం ఆలయ నిర్మాణ పనులు బేస్ లెవెల్ వరకు రావడం లేయర్ లేయర్లుగా రాతి కట్టడం నిర్మాణ పనులు జరగాల్సి ఉండటంతో 15 లేయర్లకు గాను 4 లేయర్లకు అనుమతులు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఈఈ నూకరత్నం, డీఈ శ్రీనివాసులు రెడ్డి, ఏఈ కిషోర్ కుమార్, అసిస్టెంట్ స్థపతి కుమార్, సూర్యప్రసాద్, కాంట్రాక్టర్ విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై అక్రమ కేసు బనాయించడం అన్యాయం:తెలుగు మహిళల ఆవేదన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసు బనాయించి జైలుకు పంపడం అన్యాయమని తెలుగు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో మంగళవార వారు విలేకరులతో మాట్లాడారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు దృష్టి మరల్చడానికే చంద్రబాబుపై అక్రమంగా అవినీతి కేసు బనాయించి జైలుకు పంపారన్నారు. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో చంద్రబాబు నాయుడు ఏనాడూ అక్రమాలకు పాల్పడలేదన్నారు. చంద్రబాబు ఎపుడూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి గురించి మాత్రమే ఆలోచిస్తారన్నారు. అలాంటి నిజాయితీ పరునిపై అవినీతి కేసు పెట్టారన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీకి ఓటమి తప్పదనే భయంతో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు అవినీతి మరక అంటిస్తున్నారన్నారు. వైసీపీ వారు ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. శ్రీకాళహస్తిలో పోలీసుల అదుపులో ఉన్న వారిపై హత్యాయత్నం కేసు బనాయించడం విడ్డూరంగా ఉందన్నారు. 144వ సెక్షన్ అమల్లో ఉన్నప్పటికీ వైసీపీ పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలకు పోలీసులు ఎలా అనుమతి ఇస్తారని తెలుగు మహిళలు ప్రశ్నించారు. చంద్రబాబునాయుడుపై బనాయించిన అక్రమ అవినీతి కేసు ప్రభుత్వం ఉపసంహరించక పోతే టీడీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. చంద్రబాబుపై అక్రమ కేసు బనాయించడాన్ని వ్యతిరేకిస్తూ తెలుగు మహిళలు మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు చక్రాల ఉష, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతి, లక్ష్మి, కుమారి, సునీమా, చంద్రకళ, సుజాత, అనిత, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి అనుప్పల్లిలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గడపగడపకు మహా పాదయాత్ర: పాటూరు మధు

విశాలాంధ్ర - రామచంద్రాపురం : చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి చేపట్టిన గడప గడపకు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి ఎస్ సి సెల్ యువ నాయకుడు పాటూరు మధు పిలుపునిచ్చారు నేటి ఉదయం 9.00 గంటలకు అనప్పల్లి హరిజనవాడ లోని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు అక్కడ నుంచి అనప్పల్లి,గెడ్డకిందపల్లి,గెడ్డకిందపల్లి ఆది ఆంధ్ర వాడ,రేకలచేను,ఉప్పులవంక, చెరువుకాడ ఇండ్లు,గోకులాపురం గ్రామాల్లో పాదయాత్ర జరుగుతుందనిఈ కార్యక్రమాన్ని మండలంలోని ప్రజా ప్రతినిధులు, డివిజనల్ అధ్యక్షులు, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు గ్రామ వాలంటీర్లు సచివాలయం సిబ్బంది హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఇస్కాన్ పోటీలలో విజేత పాఠశాల విద్యార్థినుల ప్రతిభ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తిరుపతి ఇస్కాన్ టెంపుల్ వారు శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. విజేత పాఠశాల నందు పదో తరగతికి చదువుతున్న విద్యార్థిని టి.చిన్మయి జ్యోతి వ్యాసరచన పోటీలలో, నాలుగో తరగతికి చెందిన జోషిక శ్రీకృష్ణుని వేషధారణలో ప్రథమ ద్వితీయ స్థానాలను సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి తెలిపారు పోటీలలో ప్రతిభ చాటి ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థినులు టి.చిన్మయి జ్యోతి, జోషికలను పాఠశాల డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపాల్ ఉమా సింగ్, ఉపాధ్యాయులు అభినందించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముఖ్య అతిథులుగా ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి హాజరయ్యారు. జడ్పిటిసి నన్ను 0 ప్రిస్కిలా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీపీ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వర్షాల పడటం వల్ల వాతావరణం మారడం జరిగింది. ప్రతి గ్రామంలో విష జ్వరాలు మరియు జలుబు మరియు దగ్గు వంటి అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ప్రతి ఇంటికి వెళ్లి ఇంటిలో ఎంతమంది ఉన్నా వారికి అనారోగ్య సమస్య ఉంటే తెలుసుకొని వారి కావాల్సిన మందులు ఇంజక్షన్లు చూడవలసిందిగా ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి తెలియజేశారు. జడ్పిటిసి పిస్కిలా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నీటి వాతావరణం మారింది కాబట్టి గ్రామంలో డ్రైనేజీలు ఉన్న గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ వేసి వాటి నివారణ చర్యలు చేపట్టాలని ప్రిస్కిల్లా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు, మండల ప్రత్యేక అధికారి వేణుగోపాల్, అనిమల్ హస్బండరీ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్రమ పట్టాలు రద్దు చేయండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి గ్రామం పరిధిలో దళితులు సాగు చేసుకుంటున్న భూములపై అగ్రకులస్తులకు జారీ చేసిన అక్రమ పట్టాలను రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అంగేరి పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం ఎదుట అక్కుర్తి గ్రామానికి చెందిన బాధిత దళితులు మంగళవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వీరి దీక్షకు సీపీఎం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ... అక్కుర్తి రెవెన్యూ పరిధిలోని సర్వే నం.73, 382లలో సుమారు 9 ఎకరాల దరఖాస్తు భూమిని ఆ గ్రామానికే చెందిన పది దళిత కుటుంబాల వారు 40 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నారన్నారు. సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు జారీ చేయాలని ఏళ్ల తరబడి కాళ్లరిగేలా తిరిగినా రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదని వాపోయారు. అయితే ఆ భూములకు ఎలాంటి సంబంధంలేని అగ్ర కులస్తులకు మాత్రం గుట్టు చప్పుడు కాకుండా పట్టాలు జారీ చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంటనే స్పందించి అగ్రకులస్తులకు జారీ చేసిన అక్రమ పట్టాలను రద్దు చేసి దళితులకివ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే రిలే దీక్షలు కాస్త ఆమరణ నిరాహార దీక్షలవుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, వెలివేంద్రం, అక్కుర్తి దళితులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభల జయప్రదంకై కృషి చేయండి
ఈ నెల 20 న జిల్లా శ్రీకాళహస్తి లో మహాసభ -సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయడానికి కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి సూచించారు . ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ముఖ్యుల సమావేశం తిరుపతి బైరాగి పట్టేడ లోని సీపీఐ కార్యాలయం లో శివ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా విచ్చేసిన పి మురళి మాట్లాడుతూ గ్రామీణ పేదల సంక్షేమం కోసం నిరంతరం పనిచేసే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు ను ఘనంగా నిర్వహించు కోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. దేశంలో నరేంద్ర మోడీ నిరంకుశ పాలన చేస్తున్నాడని అందువల్లే ఉపాధి హామీ పథకంకు బడ్జెట్ కేటాయింపులు తగ్గించి పథకం నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు . రాష్ట్రం లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో కాకుండా అప్రజాస్వామికంగా ప్రతి పక్ష నేతలను వామ పక్ష నేతలపై అక్రమ కేసులు పెడుతున్నాడని అందులో భాగంగానే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ను తప్పుడు కేసులు పెట్టి జైలు పాలు చేశాడని అన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి చిన్నం పెంచలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సి హెచ్ ప్రభాకర్ మాట్లాడుతూ నేటికీ గ్రామీణ బడుగు జీవుల అన్నీ సమస్యల పరిష్కారానికి పెద్ద దిక్కుగా, అండగా నిలబడేది ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘమే నని అన్నారు . ఈ సంఘం బలోపేతం చేయడానికి జిల్లా నాయుకులు అందరూ సంఘ సభ్యత్వం పూర్తి చేయాలన్నారు . జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కుల చట్టం, కోనేరు రంగారావు భూ కమిటీ చేసిన ప్రభుత్వం ఆమోదించిన సిఫార్సుల అమలు కోసం మహాసభల్లో సుదీర్ఘంగా చర్చిస్తామని అన్నారు. ఈ జిల్లా మహాసభలు ఈనెల 20వ తేదీన శ్రీకాళహస్తి పట్టణంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గ్రామీణ కష్ట జీవులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశం లో జిల్లా అధ్యక్షుడు జె. తులసీ రాజన్, యం. శివ కుమార్, రుద్రపాకు శ్రీనివాసులు , బాలయ్య , అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు మరణాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించండి : జెసి

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లాలో మాతా శిశు మరణాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లాలో ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో మాతా శిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరలో మాతా శిశు మరణాల పై ప్రసూతి మరణ నిఘా మరియు ప్రతిస్పందన కమిటీ సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. శ్రీహరి, ఏఎన్ ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలతో జిల్లా జాయింట్ కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రి లో మాతా శిశు మరణాలు సంభవించకుండా చూడాలని తెలిపారు. ప్రసవ సమయంలో నిబంధనల మేరకు వైద్యపరీక్షలు జరిపి తల్లి, బిడ్డల రక్షణ, భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని పేర్కొన్నారు. గర్భిణీల కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరిగేలా చూడాలని అన్నారు. పిహెచ్సి నందు డాక్టర్లు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఎంఎస్ఎస్ యాప్ ద్వారా ప్రతి పిహెచ్సి పరిధిలోని హై రిస్క్ గర్భిణీలను గుర్తించి వారికి సుఖ ప్రసవాలు అయ్యేలా చూడాలనిన్నారు. మెడికల్ ఆఫీసర్లు అందరూ హై రిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి మాతా శిశు మరణాలు నివారించాలని సూచించారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.శ్రీహరి, ఐసిడిఎస్ పిడి జయలక్ష్మి, డిఐఓ శాంతకుమారి, ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్ పార్థ సారధి, డిసిహెచ్ ఎస్ ఆనందమూర్తి, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అంగన్వాడి కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బడుగులే లక్ష్యంగా పోలీసు కేసులు:టిడిపి బిసి విభాగం

విశాలాంధ్ర- - శ్రీకాళహస్తి : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న ప్రజా పోరాటంలో భాగస్వాములైన బడుగు బలహీన వర్గాల అంతమే లక్ష్యంగా పోలీసులు అక్రమ కేసులు బనాయించడం రాజ్యాంగ విరుద్ధమైన చర్యగా తెలుగుదేశం పార్టీ బిసి విభాగం, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్ ఆరోపించారు.కక్ష పూరితమైన మనస్తత్వంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈరోజు ప్రతిపక్ష నాయకుడిగా, ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం అవినీతికి దూరంగా విశేష సేవలందించిన నారా చంద్రబాబు నాయుడు పైన ఒక అభూత కల్పనతో ఎటువంటి ఆధారము లేకపోయినా అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేయడాన్ని బిసి విభాగం నాయకులు తీవ్రంగా ఖండించారు.చంద్రబాబు నాయుడు గారి పై పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమాలను పోలీసు బలంతో అణచివేస్తూ, నిరసన కార్యక్రమాలలో పాల్గొన్న అమాయక బిసి, యస్సీ, యస్టీ మరియు మైనారిటీ వర్గాలకు చెందిన వారిపై తీవ్రమైన నాన్ బెయిలబుల్ సెక్షన్ లతో కేసులు పెట్టడం ఆటవిక రాజ్యాన్ని తలపిస్తోందని బిసి విభాగం నాయకులు ఆరోపించారు.గత మూడు రోజులుగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలో జరుగుతున్న శాంతియుత నిరసన కార్యక్రమాలను అడ్డుకుంటూ, నిరసన కార్యక్రమాలలో పాల్గొనే బడుగుల లక్ష్యంగా పోలీసుల చేత దాడులు చేయించడం వైసిపి కుట్రలో భాగమేనని బిసి విభాగం నాయకులు ఆరోపించారు.గత రెండు రోజుల క్రితం శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన చిన్నపాటి సంఘటనకు బాధ్యులను చేస్తూ పోలీసులు నమోదు చేసిన కేసులలో ఉన్న పదహారు మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలలో పన్నెండు మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన వారేనని, ఇది వైసిపి అవలంబిస్తున్న అహంకార పూరితమైన అరాచక రాజకీయాలకు అద్దంపడుతోందని బిసి విభాగం నాయకులు ఆరోపించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిసిల అణచివేత ధోరణిని అవలంబిస్తున్న జగన్మోహన్ రెడ్డి యొక్క పరిపాలనను అంతమొందించడానికి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న ప్రజా పోరాటాలకు బడుగు బలహీన వర్గాలు నిత్యం అండగా ఉంటాయని బిసి విభాగం నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి మరియు బిసి వెల్ఫేర్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు బీమాల భాస్కర్ ముదిరాజ్, చిల్లకూరు మణి, వంశీకృష్ణ, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి ప్రభుత్వ బాలికల హాస్టల్‌లో ర్యాగింగ్ కలకలం
-హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం కారణంగానే ర్యాగింగ్ జరిగినట్లు ఆరోపణలు

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి ప్రభుత్వ పాఠశాల బాలికల హాస్టల్ లో ర్యాగింగ్ కలకం రేపింది. ప్రభుత్వ పాఠశాల బీసీ హాస్టల్ లో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థినులు ఒక గ్యాంగ్ గా ఏర్పడి ఇతర విద్యార్థునుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు సమాచారం. ఆదివారం రాత్రి ర్యాగింగ్ కు పాల్పడి ఒక విద్యార్థిని జుట్టు కత్తరించారు. బట్టలు విప్పమని బెదిరించడం,కాళ్ళు పట్టమనడం వంటి చేష్టలతో తన సహచర విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారనే వాదనలున్నాయి. వివరాల్లోకెళ్తే ఆదివారం రాత్రి ఓ విద్యార్థిని మరో విద్యార్థిని ని తీవ్రంగా వేధించటంతో వేధింపులు భరించలేక సదరు విద్యార్థిని తన స్నేహితురాలి ద్వారా ముందుగా బెదిరించిన విద్యార్థిని బెదిరింపులు మేరకు తన జుట్టు కత్తిరించుకొన్న అమానుష సంఘటన సభ్య సమాజంలో క్షమించరాని నేరం. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో వారి బిడ్డలకు మంచి చదువు అందించాలని వారి గ్రామంలో వసతులు లేక కొందరు, పేదరికంతో మరికొందరు హాస్టల్ వార్డెన్ పై నమ్మకంతో హాస్టల్లో వదులుతుంటారు. పేద పిల్లలు ఉంటున్న హాస్టల్ లో వార్డెన్ పర్యవేక్షణ లోపించిన కారణంగానే ఈ సంఘటన జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. వార్డెన్ అహ్మద్ హుస్నీసాను వివరణ కోరగా పిల్లల కొద్దిసేపు అరుచుకుంటారు, తర్వాత కలిసిపోతారు అని నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం హాస్యాస్పదం. హాస్టల్ లోని ఓ విద్యార్థిని వేధింపులు కారణంగానే (ర్యాగింగ్) 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని తన స్నేహితురాలితో చెప్పి తన జుట్టు కర్తరించుకున్నట్లు సమాచారం. ఆ అమ్మాయికి ఈ హాస్టల్ లో ఉండటం ఇష్టం లేకనే వెళ్ళిపోవాలనే ఉద్దేశంతోనే ఇలా చేసిందని వార్డెన్ అహ్మద్ హుస్నీసా చెబుతుండగా అలా ఏమీ కాదు మా బిడ్డను సెలవు దినాల్లో ఇంటికి రమ్మన్నా నాకు చదువు పోతుంది రాను అనేదని తల్లి వాపోయింది. తన ఇద్దరు పిల్లలు కూడా ఇక్కడే చదువుకున్నారని అప్పుడు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదని ఆవేదన వ్యక్తం చేసింది. గతంలో బాలికల హాస్టల్ లో కొన్ని దురదృష్టకర సంఘటనలు జరిగినా అవి వారి వ్యక్తిగత విషయాలుగా భావించటం జరిగింది. ఓ హాస్టల్ లో బాధ్యతలు నిర్వహిస్తున్న వార్డెన్ తన వంతుగా మెనో ఒక్కటికే ప్రాధాన్యం ఇవ్వకుండా వారం లేదా నెలకోసారి బాలికలకు కౌన్సిలింగ్ ఇచ్చిన దాఖలాలు కనిపించలేదు. ఈ అమ్మాయిని బెదిరించిన అమ్మాయి మరొక అమ్మాయిని బెదిరించదని గ్యారెంటీ లేదు. విషయం తెలిసి హాస్టల్ చేరుకున్న జిల్లా అధికారి బి.భాస్కర్ రెడ్డి విచారించి ఆ అమ్మాయికి బెదిరింపులు వచ్చాయనీ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. పరిస్థితి తీవ్రం కాకుండా హాస్టల్ వార్డెన్ అహ్మద్ హుస్నీసా తనకు హాస్టల్లో ఉండటం ఇష్టం లేకనే వెళ్ళిపోదామనే ఉద్దేశంతోనే నా స్నేహితురాలు వద్ద జుట్టు కర్తరించుకున్నట్లు బలవంతంగా విద్యార్థిని, తల్లి తండ్రుల నుండి స్టేట్ మెంట్లు తీసుకున్నట్లు సమాచారం.

దొంగ ఓట్ల లోగుట్టుపై పక్క రాష్ట్ర అధికారిని ఏర్పాటు చేయాలి:పులివర్తి నాని

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్రవ్యాప్తంగా ఏ నియోజకవర్గంలో జరగనంత దొంగ ఓట్ల వ్యవహారం చంద్రగిరి కాన్స్టెన్సీ లో జరిగిందని , తద్వారా వైసిపి గెలుపుకొనసాగుతున్నదని ఈ గూడుపు ఠాణిని ఛేదించేందుకు పక్క రాష్ట్రాల నుండి నిజాయితీ కలిగిన అధికారిని ఏర్పాటు చేయాలని. తెలుగుదేశం పార్టీ చంద్రగిరి నియోజకవర్గం ఇన్చార్జ్ పులివర్తి నాని డిమాండ్ చేశారు. మీడియా ముందు టిడిపి నాయకులతో కలిసి నాని మాట్లాడుతూ. వైసిపి గెలుపు నుండి చంద్రగిరి లో ప్రతిపక్ష పార్టీలకు టిడిపి సానుభూతి పరులకు సంబంధించిన వారి ఓట్లను తొలగించారన్నారు. చనిపోయిన వారి ఇతర ప్రాంతాలకు వెళ్లినవారి ఓట్లను అక్కడే ఉన్నట్లే కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఈ దొంగ ఓట్ల రాజకీయం చంద్రగిరి నుంచి రాష్ట్రానికి అల్లుకున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చనిపోయిన వారి దొంగఓట్లతో గెలిచిన గెలుపు గెలుపేనా అని ప్రశ్నించారు. ఈ దొంగ ఓట్ల లో అధికారుల పాత్ర ప్రధానమైనది అన్నారు. తెలుగుదేశం పార్టీగా తాము పోరాటాలు చేస్తుంటే అధికారులు భయపడి ఓట్ల లిస్టును సరి చేయడానికి ప్రయత్నిస్తున్నారని, చంద్రగిరి వైకాపా ప్రధాన సూత్రధారి అధికారులను మభ్యపెట్టి మీ వెనక నేనున్నానని దొంగ ఓట్లను తొలగించవద్దని ఆఫీసర్లకు ధైర్యాన్ని నూరిపోశారన్నారు. ఏది ఏమైనా దొంగ ఓట్ల లో ప్రధానంగా ఉన్న అధికారులను సస్పెండ్ చేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చంద్రగిరి పాలకులలో మార్పు రావాలని లేకుంటే జైలు జీవితం తధ్యమని హెచ్చరించారు.

నిమజ్జన కమిటీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: వినాయక చవితి వేడుకలు సామూహిక నిమజ్జనం మహోత్సవాన్ని పర్యవేక్షిస్తున్న తిరుపతి వినాయక మహోత్సవ కమిటీ కార్యాలయాన్ని ఇందిరా మైదానంలో గల స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో మంగళవారం పూజాది కార్యక్రమాలతో ప్రారంభించుకున్నారు. అందరం ఐకమత్యంగా తిరుపతిలో జరిగే చవితి వేడుకలను ఆదర్శంగా, భక్తి ప్రపత్తులతో నిర్వహించుకుని హిందూ శక్తిని చాటుదాం అని కమిటీ సభ్యులు సామంచి శ్రీనివాస్, పి.నవీన్ కుమార్ రెడ్డి, భానుప్రకాష్ రెడ్డి, గుండాల గోపీనాథ్ రెడ్డి లు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ఊకా విజయ్ కుమార్, వెంకటేష్, గుండాల గోపీనాథ్, కొండె చెంగారెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యం రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, కరాటే శ్రీనివాస్, అర్.సి.మునికృష్ణ, బై అండ్ సేవ్ మధు, ఈతమాకుల హేమంత్ కుమార్, నాగభూషణం, నవీన్, భాస్కర్ నాయుడు, నారాయణ, అజయ్ కుమార్, కొర్లగుంట వెంకటేశ్, దామ వంశీ, బుజ్జి, కీర్తి వెంకయ్య, మునిరత్నం, నటరాజ్, చెంగారెడ్డి, రెడ్డి బాబు, రోషన్, గోపి ప్రసాద్, మణికంఠ వాసు, డిప్యూటీ మేయర్లు అభినయ రెడ్డి, ముద్ర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్ యూనివర్శిటీలో ప్రవేశానికి వెబ్ కౌన్సిలింగ్

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్శిటి నందు 2023-24వ విద్యా సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు కొరకు బి.ఎస్.సి. (నర్సింగ్), బ్యాచ్లర్ అఫ్ ఫిజియోథెరపీ(బి.పి.టి) బి.ఎస్.సి. (పారామెడికల్) కోర్సుల నందు ప్రవేశం కొరకు 2వ వెబ్ కౌన్సిలింగ్‌ను నిర్వహించనున్నారని స్విమ్స్ రిజిస్ట్రార్ తెలియజేస్తున్నారు.అడ్మిషన్ పొందగోరు విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి, వెబ్ ఆప్షన్ ద్వారా పైన తెలిపిన కోర్సుల కొరకు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలియచేస్తున్నారు. సెప్టెంబర్ 13.09.2023 నుండి 15.09.2023పైన తెలుపబడిన కోర్సుల యొక్క వివరాలు అనగా సీట్ల సంఖ్య. ఫీజు వివరములు, ఎంపిక విధానం, మరియు ఇతర వివరముల కొరకై స్విమ్స్ వెబ్సైట్ https://svimstpt.ap.nic.in సందర్శించాలన్నారు.

దళితవాడలో దాహార్తి తీర్చిన భరత్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం కాసరం పాత దళితవాడలో పది రోజులుగా నెలకొన్న దాహార్తిని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి తీర్చారు. కాసరం పాత దళితవాడలో తాగునీటి బోరు పది రోజుల కిందట మరమ్మతులకు గురైంది. దళితవాడ వాసులు ఈ విషయాన్ని అపుడే సచివాలయ ఉద్యోగులకు తెలియచేశారు. దళితవాడలో తాగునీటి సమస్య తీర్చాలని వారు విన్నవించారు. అయినా వారు పట్టించు కోలేదు. దీంతో గ్రామస్థులు ఈ సమస్యను జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి దృష్టికి తెచ్చారు. దళితవాడ వాసుల సమస్యను విన్న కలవగుంట భరత్ రెడ్డి వెంటనే స్పందించారు. దళితవాడలోని 80 కుటుంబాలకు మినరల్ వాటర్‌ను పంపించి వారి సమస్యను తీర్చారు. తమ సమస్యను చెప్పిన వెంటనే స్పందించిన కలవగుంట భరత్ రెడ్డికి గ్రామస్థులు ధన్యవాదాలు తెలియచేశారు.

నేడు ఉమామహేశ్వర స్వామికి రుద్రాభిషేకం

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట మండలం, తిమ్మాజీ కండ్రిగ గ్రామములో వెలసియున్న అభయానుగ్రహ వేంకటేశ్వరస్వామి వారి ప్రాంగణము నందు గల,ఉమామహేశ్వర స్వామి వారికి నేడు రుద్రాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలియజేశారు. బుధవారం మాస శివరాత్రి సందర్భముగా సాయంత్రము 6గం30నిలకు, ప్రదోషకాలమునందు ఈ రుద్రాభిషేకము నిర్వహించనున్నట్లు తెలియజేశారు. భక్తులు అందరూ విచ్చేసి ఈకార్యక్రమములో పాల్గొని,స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించవలసిందిగా నిర్వాహకులు కోరారు.

జిల్లా రెవెన్యూ అధికారిని కలిసిన ఆర్డీఓ

విశాలాంధ్ర - గూడూరు : తిరుపతి జిల్లా రెవెన్యూ అధికారిగా బదిలీపై వచ్చిన పెంచల కిషోర్ కు మంగళవారం గూడూరు ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్ శాలువా కప్పి పూల మొక్కతో ఆహ్వానించి మర్యాదపూర్వకంగా కలిశారు.

శ్రీ శ్రీ నల్ల గంగమ్మ తల్లికి వెండి కవచనానికి విరాళం

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: పట్టణం లోని బహుదూర్ పేట తెట్టు వద్ద వెలిసియున్న శ్రీ శ్రీ నల్ల గంగమ్మ తల్లికి వెండి కవచానికి 25,116 రూపాయలు బహుదూర్ పేట వాస్తవ్యులు సామాను చంద్రశేఖర్ రెడ్డి విరాళం ఆలయ చైర్మన్ కంఠా రమేష్ కు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు విరాళం అందజేసిన దాతలకు తీర్థ ప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అనిల్, యాదగిరి, మాధవ తదితరులు పాల్గొన్నారు.

14 నుండి నిరవధిక నిరాహార దీక్షలు
మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టీడీపీ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ నుంచి నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ప్రకటించారు. మంగళవారం గూడూరులోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసులు రిలే దీక్షలకు అనుమతిస్తే మంచిదని చెప్పారు. చంద్రబాబు స్కాంలో అజయ్ కల్లాం, ప్రేమ్ సాగర్ రెడ్డిని అరెస్ట్ చేసి విచారించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు త్వరలోనే బయటకు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, శీలం కిరణ్ కుమార్, ఎండీ. అబ్దుల్ రహీం, నర్సింహులు, పిళ్లెళ్ల శ్రీనివాసులు, అల్లీ హుస్సేన్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.